# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 361 | పేజీలు: 5 | వెల: రూ.4/- | శుక్రవారం 15 ఆగస్టు 2025 | ఎడిటర్: ఎం.వనిత రెడ్డి


## నల్లగొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు

### మైనర్ బాలికపై అత్యాచారం..హత్య కేసులో ఉరిశిక్ష

న్యూఢిల్లీ, ఆగస్టు 14 (నమస్తే ఉదయం)

నల్గొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. మైనర్ బాలికపై అత్యాచారం చేసి, ఆపై హత్య చేసిన నిందుతుడికి ఉరిశిక్ష విధిస్తూ సంచలన తీర్పు ఇచ్చింది. పోక్సో, హత్య కేసులో నిందుతుడికి ఉరిశిక్ష విధించింది. అంతేకాదు జరిమానాగా లక్షా పది వేల రూపాయలు కట్టాలని ఆదేశించింది. నిందుతుడికి ఉరిశిక్ష విధించిన నల్గొండ కోర్టుపై బాధిత కుటుంబసభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ కూతురికి ఇన్నాళ్లకు న్యాయం జరిగిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 2013లో మొహమ్మద్ ముక్రమ్ అనే వ్యక్తి 12 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచారం చేశాడు. బాలిక ఇంట్లో ఒంటరిగా ఉండటం చూసి అత్యాచారం చేశాడు. అనంతరం మైనర్ బాలికను హత్య చేశాడు. హత్య అనంతరం మృతదేహాన్ని నాలాలో పడేశాడు.



## ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదు

### ఆగస్టు 15 ప్రతి భారతీయుడికి గర్వకారణం

### ఉగ్రవాదంపై పోరాటానికి ఆపరేషన్ సిందూర్ నిదర్శనం

### ఎలాంటి దాడినైనా ఎదుర్కొనేలా సాయుధదళాలు సిద్ధం

### స్వావలంబన దేశంగా అవతరించే దిశగా భారత్

### ద్రవ్యోల్బణం తగ్గుముఖం.. బలంగా ఆర్థిక వ్యవస్థ

### స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో రాష్ట్రపతి ముర్ము

న్యూఢిల్లీ, ఆగస్టు 14 (నమస్తే ఉదయం)

స్వావలంబన దేశంగా అవతరించే దిశగా భారత్ దృఢమైన విశ్వాసంతో ముందుకు సాగుతోందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టిందని, ఎగుమతులు పెరిగాయని, అన్ని కీలక సూచీలు దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని చూపిస్తున్నాయని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్రపతి ముర్ము జాతినుద్దేశించి ప్రసంగించారు. అలాగే దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దేశ ప్రజలను ఉద్దేశించి ముర్ము మాట్లాడుతూ.. ఆగస్టు 15 కేవలం ..మిగతా 2లో

## ఈసీకి సుప్రీం షాక్

### తొలగించిన 65 లక్షల పేర్లను ప్రచురించండి

### మరణించిన 22 లక్షల మంది వివరాలు వెల్లడించండి

### 19వ తేదీ లోపు వివరాలు ఇవ్వండి.. ఈసీకి సుప్రీంకోర్టు ఆదేశం


### బీహార్‌లో ఓట్ల తొలగింపు వ్యవహారంపై విచారణ




న్యూఢిల్లీ, ఆగస్టు 14 (నమస్తే ఉదయం)

ఎన్నికల సంఘానికి గట్టి దెబ్బ తగిలింది. బీహార్ ఓటర్ జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది పేర్లను ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరచాలని, వారి పేర్లను తొలగించడానికి గల కారణాలను కూడా అప్‌లోడ్ చేయాలని సూచించింది. ప్రతి ఓటరు దానిని యాక్సెస్ చేయగలిగేలా ఈ జాబితాను ప్రచారం చేయాలని సూచించింది. అయితే.. ఆ 65 లక్షల మంది వివరాలను ఈ నెల 19లోపు బహిర్గతం చేయాలని ఎన్నికల సంఘానికి సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ నెల 22 నాటికి సంబంధిత నివేదికను తమముందు ఉంచాలని సూచించింది. మరో రెండు నెలల్లో ఎన్నికలు జరగనున్న బీహార్‌లో ఓటర్ జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను జస్టిస్ సూర్యకాంత్ విచారించారు. జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మందిలో 22 లక్షల మంది మరణించారని ఎన్నికల సంఘం కోర్టుకు తెలిపింది. 22 లక్షల మంది మరణించినట్లయితే, దానిని బూత్ స్థాయిలో ఎందుకు వెల్లడిరచలేదని, పౌరుల హక్కులు రాజకీయ పార్టీలపై ఆధారపడి ఉండాలని తాము కోరుకోవడం లేదని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. 65 లక్షల మంది పేర్లను, వారిని తొలగించడానికి గల కారణాన్ని ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరచాల ని సూచించారు. ఆ విషయాన్ని గరిష్ట సర్క్యులేషన్ ఉన్న స్థానిక భాషా వార్తాపత్రికల ద్వారా, దూరదర్శన్, ఇతర ఛానెళ్ల ద్వారా ప్రచారం కల్పించాలని సూచించింది. జిల్లా ఎన్నికల అధికారికి ..మిగతా 2లో

## 79వ స్వాతంత్ర దినోత్సవాలకు ముస్తాబైన ఢిల్లీలోని ఎర్రకోట!



న్యూఢిల్లీ, ఆగస్టు 14 (నమస్తే ఉదయం)

79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు యావత్ భారతావని సిద్ధమైంది.. దేశంలో మొదటగా జెండా ఎగిరే ఎర్రకోట సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఎర్రకోటపై 12వ సారి భారత ప్రధాన మంత్రి హెూదాలో నరేంద్ర మోదీ జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. సుసంపన్న.. సురక్షిత.. సాహసోపేత నవ భారత్ సాకారమే లక్ష్యంగా భారత్ తన 79వ స్వాతంత్ర్య దినోత్సవం జరగనుంది. ఎర్ర కోటపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, దేశ ప్రజలనుద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగిస్తారు. వికసిత భారత్-2047 స్వప్న సాకారంపై ప్రభుత్వ దృక్కోణానికి అనుగుణంగా దేశం వేగంగా ముందంజ వేస్తున్న నేపథ్యంలో 'నవ భారత్' ఇతివృత్తంగా ఈ ఏడాది స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరగనున్నాయి. నవ భారత్ నిరంతర వృద్ధిని గుర్తుచేసుకుంటూ ..మిగతా 2లో




## పోలీస్‌లకు డిగ్రీ కనీస విద్యార్హత

### డిగ్రీ పూర్తిచేయలేని వారికోసం అవకాశం

### ఓపెన్ వర్సిటీతో తెలంగాణ పోలీస్ శాఖ ఒప్పందం

హైదరాబాద్, ఆగస్టు 14 (నమస్తే ఉదయం)

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ-, తెలంగాణ పోలీసుశాఖ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. దూరవిద్య విధానంలో కానిస్టేబుళ్లు డిగ్రీ చదివేందుకు వీలుగా యూనివర్సిటీ-, పోలీసు అధికారులు ఎంఓయూ చేసుకున్నారు. ఈ మేరకు ఒప్పంద పత్రాలను డీజీపీ జితేందర్, వర్సిటీ- ఉన్నతాధికారులు మార్చుకున్నారు. డిగ్రీ పూర్తికాని కానిస్టేబుళ్లు, ఏఎస్సైలకు దూరవిద్య విధానం అమలు చేయనున్నారు. కానిస్టేబుళ్లకు కోర్సు మెటీ-రియల్, స్టడీ సెంటర్ యాక్సెస్ ఇస్తామని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధికారులు తెలిపారు. దేశంలోనే ..మిగతా 2లో

## జమ్మూకశ్మీర్‌లో పెను విషాదం

### కాశ్మీర్ క్లౌబ్ బరస్‌లో 46మృతదేహాలు లభ్యం

### 167మందిని కాపాడిన సహాయక సిబ్బంది

### వీరిలో 38మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు వెల్లడి

### మరణాల సంఖ్య కూడా పెరిగే ప్రమాదం

శ్రీనగర్, ఆగస్టు 14 (నమస్తే ఉదయం)



జమ్మూకశ్మీర్‌లోని చోసిటీలో గురువారం చోటుచేసుకున్న భారీ క్లౌడ్‌బరస్ట్ పెను విషాదం నింపింది. మృతుల సంఖ్య అంతకంతకూ పెరిగే అవకాశంఉందని భావిస్తున్నారు. ఒక్కసారిగా మెరుపు వరదలు రావడంతో జరిగిన విషాదంలో ఇప్పటివరకు 46 మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు వెల్లడించారు. శిథిలాల కింద మరికొంత మంది చిక్కుకొని ఉండటంతో.. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉన్నట్లు- సమాచారం. ఘటనా స్థలంలో పెద్ద ఎత్తున సహాయక చర్యలు చేపట్టి 167 మందిని కాపాడగా.. వీరిలో 38మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు- అధికారులు తెలిపారు. మృతుల్లో ఇద్దరు సీఐఎస్‌ఎఫ్ సిబ్బంది ఉన్నట్లు వెల్లడించారు. ఘటనా స్థలంలో ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్, పోలీసులు, ఆర్మీ, స్థానిక వాలంటీర్లు ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. కిశ్త్‌వాడ్ ప్రాంతంలోని చోసిటీలో ఆకస్మిక వరదలతో జమ్మూకశ్మీర్ అధికార యంత్రాంగం అప్రమత్త మైంది.ప్రజలు, యాత్రికులకు సహాయం అందించేందుకు ..మిగతా 2లో



## ఢిల్లీ వీధి కుక్కల వివాదం

### అధికారుల తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం

### వీధి కుక్కల తరలింపుపై సుప్రీంకోర్టులో వాడీవేడి వాదనలు

### ఆదేశం రాకముందే కుక్కలను పట్టుకోవడంపై అధికారులకు ధర్మాసనం ప్రశ్న

### షెల్టర్ హెూమ్స్ లేనప్పుడు కుక్కలను ఎక్కడికి తీసుకెళతారని నిలదీత

న్యూఢిల్లీ, ఆగస్టు 14 (నమస్తే ఉదయం)

ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలో వీధి కుక్కలను పట్టుకోవడంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. వీధి కుక్కలను షెల్టర్ హెూమ్స్‌కు తరలించాలంటూ తాము ఇచ్చిన ఆదేశాలు బహిర్గతం కాకముందే అధికారులు వాటిని పట్టుకోవడం ఎలా మొదలుపెట్టారని ధర్మాసనం ప్రశ్నించింది. జంతు నియంత్రణ మార్గదర్శకాలను సరిగా అమలు చేయకపోవడం వల్లే ఈ దుస్థితి తలెత్తిందని అధికారుల తీరుపై మండిపడింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్వీ అంజారియాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం గురువారం ఈ పిటిషన్లపై విచారణ చేపట్టింది. ఆగస్టు 11న ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం ఢిల్లీలో పెరుగుతున్న కుక్కకాటు ఘటనలపై సుమోటోగా స్పందిస్తూ, వీధి కుక్కలన్నింటినీ షెల్టర్లకు తరలించాలని ఆదేశించింది. ఈ ఉత్తర్వులపై జంతు ..మిగతా 2లో

## 79వ స్వాతంత్ర్య దినోత్సవాలకు
# ముస్తాబైన ఢిల్లీలోని ఎర్రకోట!

పురోగమన పథంలో దేశం మరింత వేగం పుంజుకోగలిగేలా ప్రజలు ప్రభుత్వం ఏ విధంగా వ్యవహరించాలో ప్రధాని మోదీ జాతి నుద్దేశించి ప్రసంగించనున్నారు.

### గ్రాండ్ గా సెలబ్రేషన్స్

దేశ రాజధాని ఢిల్లీ ఎర్ర కోటలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు 25 వేల మంది సందర్శకులు హాజరవుతారని అంచనా. ఇందుకోసం భారీగా ఏర్పాట్లు చేశారు. అధునాతన సిటింగ్ వ్యవస్థ, భారీ రాజుణ స్క్రీన్లు,స్పీకర్లు ఏర్పాటు చేశారు. ఎర్ర కోట వేదికపై 268 ప్రముఖులకు సిటింగ్ ఏర్పాటు చేశారు. వర్ష పరిస్థితుల నేపథ్యంలో ప్రధాని జెండా ఎగుర వేసి ప్రసంగించే చోట వర్షం పడకుండా రెయిన్ కవర్ ఏర్పాటు చేశారు. వేదిక ముందు నవ భారత్ కూర్పుతో విద్యార్థులు, చీజజ కేడేట్లు కూర్చోనున్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం నేపథ్యంలో ఆపరేషన్ సిందూర్ హైలెట్ అయ్యేలా నేషన్ ఫస్ట్ బ్యానర్లు ఏర్పాటు చేశారు. ఎర్రకోట వద్ద జరిగే వేడుకలను వీక్షించడానికి వివిధ రంగాల నుండి సుమారు 5,000 మంది ప్రత్యేక అతిథులను ఆహ్వానించారు. భారత సైన్యం, నావికాదళం, వైమానిక దళం నుండి దాదాపు 2,500 మంది, బాలబాలిక క్యాడెట్లు 'మై భారత్' వాలంటీర్లు ఈ వేడుకల్లో పాల్గొంటారు.

### భారీ భద్రత ఏర్పాట్లు

స్వాతంత్ర దినోత్సవ వేడుకల నేపథ్యంలో ఢిల్లీలో హై అలర్ట్ కొనసాగుతుంది. స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఢిల్లీ పోలీసులు, పారామిలిటరీ బలగాలు, ప్రత్యేక కమాండోల సహా 15 వేల మంది భద్రత విధుల్లో ఉన్నాయి. ఒక్క నార్త్ ఢిల్లీ పరిధిలో 7,500 పోలీసులు భద్రతా విధుల్లో ఉండనున్నారు. ఎర్రకోటకు మూడు కిలో మీటర్ల పరిధిని భద్రతా దళాలు తమ అధీనంలోకి తీసుకున్నారు. మూడంచెల భద్రత వ్యవస్థను దాటుకుని సందర్శకులు లోపలికి వెళ్లాల్సి ఉంటుంది. ఎస్పీజీ, ప్రధాని భద్రత, ఢిల్లీ పోలీసులు ఎర్ర కోట లోపల భద్రతను ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. 500 పైగా కెమెరాలు ఎర్ర కోటలోపల ఏర్పాటు చేశారు. మూడు కంట్రోల్ రూమ్ లలో ఎప్పటికప్పుడు భద్రతను పర్యవేక్షిస్తారు.. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా 3,000 మందికి పైగా ట్రాఫిక్ పోలీసుల మోహరించారు.

అనుమానితులను గుర్తించేందుకు ఎర్రకోట వద్ద కృత్రిమ మేధస్సు (ూ×)తో కూడిన 700 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఎంట్రీ పాయింట్ల వద్ద ఫేస్ రికగ్నిషన్ తనిఖీలు చెకింగ్ పూర్తి చేసుకుని సందర్శకులు గ్యాలరీలకు వెళ్లాల్సి ఉంటుంది. ఎర్రకోట నో ఫ్లై జోన్ గా ప్రకటించారు. డ్రోన్ డిటెక్షన్ గ్రిడ్లు ఏర్పాటు చేశారు. ఎర్రకోట చుట్టూ ఉన్న ఎత్తైన నిర్మాణాల పై స్నిపర్లు, కైట్ క్యాచర్లు, నిఘా పర్యవేక్షణ బృందాలను ఏర్పాటు చేశారు. ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, రైల్వే స్టేషన్, బస్ టెర్మినల్స్, మెట్రో స్టేషన్లు, షాపింగ్ కేంద్రాలు, మార్కెట్ ప్రాంతాలు, పర్యాటక ప్రాంతాల్లో భద్రత పెంచారు.

### ఎర్రకోటలో వేడుకలు ఇలా !

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎర్రకోట వద్దకు చేరుకోగానే రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సహాయ మంత్రి సంజయ్ సేథ్, కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ స్వాగతిస్తారు. అటుపైన జనరల్ ఆఫీసర్ కమాండింగ్ (జీవోసీ), ఢిల్లీ ఏరియా లెఫ్టినెంట్ జనరల్ భవనీష్ కుమార్‌ను రక్షణ కార్యదర్శి ప్రధానమంత్రికి పరిచయం చేస్తారు. అనంతరం ఆయన నరేంద్ర మోదీని గౌరవ వందన స్వీకార వేదిక వద్దకు తీసుకెళ్తారు. ఆ తర్వాత ఇంటర్-సర్వీసెస్ సంయుక్త దళం, ఢిల్లీ పోలీస్ గార్డులు ప్రధానమంత్రికి వందనం చేస్తారు. ఈ లాంఛనం ముగిశాక ప్రధానమంత్రి గౌరవ వందనం (గార్డ్ ఆఫ్ ఆనర్) స్వీకరిస్తారు.

ఈ బృందంలో 96 మంది సైనిక, నావిక, వైమానిక దళాలు సహా ఢిల్లీ పోలీసు విభాగం నుంచి ఒక్కొక్క అధికారి సహా మొత్తం 24 మంది సభ్యులుగా ఉంటారు. ఈ సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవానికి వైమానిక దళం సమన్వయ సేవ బాధ్యతలు నిర్వర్తిస్తోంది. గార్డ్ ఆఫ్ ఆనర్ కు వింగ్ కమాండర్ ఎ.ఎస్. సెఖోన్ నాయకత్వం వహిస్తారు. ఈ బృందంలోని సైనిక సిబ్బందికి మేజర్ అర్జున్ సింగ్, నావికా సిబ్బందికి లెఫ్టినెంట్ కమాండర్ కోమల్ దీప్ సింగ్, వైమానిక దళ సిబ్బందికి స్క్వాడ్రన్ లీడర్ రాజన్ అరోరా, ఢిల్లీ పోలీసు సిబ్బందికి అదనపు డీసీపీ రోహిత్ రాజ్‌బీర్ సింగ్ నాయకత్వం వహిస్తారు. అనంతరం ప్రధానమంత్రి ఎర్రకోట బురుజుల పైకి చేరుకుంటారు. అక్కడ ఆయనకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సహాయ మంత్రి సంజయ్ సేథ్, రక్షణ సిబ్బంది అధిపతి (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్, సైనిక సిబ్బంది అధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది, నావికా సిబ్బంది అధిపతి చీఫ్ అడ్మిరల్ దినేష్ కె. త్రిపాఠీ, వైమానిక సిబ్బంది అధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఎ.పి.సింగ్ స్వాగతం పలుకుతారు. ఆ తర్వాత జాతీయ పతాకావిష్కరణ కోసం ప్రధానమంత్రిని ఢిల్లీ ఏరియా 'జీవోసీ' జెండా వేదిక వద్దకు తీసుకెళ్తారు.

ఫ్లయింగ్ ఆఫీసర్ రషికా శర్మ జాతీయ పతాకాన్ని ఎగురవేయడంలో ప్రధానమంత్రికి సహకరిస్తారు. అదే సమయంలో పరాక్రమవంతులైన 1,721 ఫీల్డ్ బ్యాటరీ (సెరిమోనియల్) గన్నర్లు 21 తుపాకులు పేల్చడం ద్వారా గన్ సెల్యూట్ చేస్తారు. స్వదేశీ తయారీ 105 ఎం.ఎం. లైట్ ఫీల్డ్ గన్‌లను ఉపయోగించే ఈ ఉత్సవ సైనిక బృందానికి మేజర్ పవన్ సింగ్ షెఖావత్ మార్గదర్శకత్వం వహిస్తారు. నాయబ్ సుబేదార్ (గన్నరీలో అసిస్టెంట్ ఇన్‌స్ట్రక్టర్) అనుతోష్ సర్కార్ గన్ పొజిషన్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తారు. ప్రధానమంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించే సమయంలో జాతీయ జెండా గార్డ్ బృందంలోని 128 మంది సైనిక, నావిక, వైమానిక దళాలు సహా ఢిల్లీ పోలీసు విభాగం నుంచి ఒక్కొక్క అధికారి సహా 32 మంది సిబ్బంది త్రివర్ణ పతాకానికి వందనం సమర్పిస్తారు. ఈ ఇంటర్-సర్వీసెస్, పోలీస్ సంయుక్త గౌరవ వందనానికి వింగ్ కమాండర్ తరుణ్ డాగర్ నాయకత్వం వహిస్తారు.

జాతీయ పతాక గౌరవ వందన బృందంలోని సైనిక సిబ్బందికి మేజర్ ప్రకాష్ సింగ్, నావికా సిబ్బందికి లెఫ్టినెంట్ కమాండర్ మొహద్ పర్వేజ్, వైమానిక సిబ్బందికి స్క్వాడ్రన్ లీడర్ వి.వి.శర్వణ్, ఢిల్లీ పోలీసు సిబ్బందికి అదనపు డీసీపీ శ్రీ అభిమన్యు పోస్వాల్ నాయకత్వం వహిస్తారు. త్రివర్ణ పతాక ఆవిష్కరణానంతరం జెండాకు జాతీయ గౌరవ వందనం సమర్పిస్తారు. ఈ సందర్భంగా ఒక జేసీవో, 25 మంది ఇతర ర్యాంకుల సిబ్బంది సహిత వైమానిక దళ బ్యాండ్ వాద్య పరికరాలపై జాతీయ గీతాన్ని వాయిస్తుంది. జూనియర్ వారెంట్ ఆఫీసర్ ఎం.డేకా ఈ బ్యాండ్‌కు మార్గదర్శకత్వం వహిస్తారు. ఈ ఏడాది వేడుకలలో తొలిసారిగా 11 మంది వైమానిక దళ అగ్నివీర్ వాద్యకారులు కూడా ఈ బృందంలో సభ్యులుగా ఉన్నారు. ప్రధానమంత్రి జాతీయ జెండాను ఎగురవేయగానే వైమానిక దళంలోని రెండు ఎంఐ-17 హెలికాప్టర్లు వేదికపై పుష్ప వర్షం కురిపిస్తాయి. వీటిలో ఒకటి జాతీయ పతాకాన్ని, మరొకటి 'ఆపరేషన్ సిందూర్'ను స్ఫురింపజేసే జెండాను ప్రదర్శిస్తాయి. ఈ హెలికాప్టర్లకు వింగ్ కమాండర్లు వినయ్ పూనియా, ఆదిత్య జైస్వాల్ కెప్టెన్లుగా ఉంటారు.

### ఆపరేషన్ సిందూర్

ఈసారి స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా ఆపరేషన్ సిందూర్ విజయోత్సవం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా జ్ఞానపథ్‌లోని వ్యూ కట్టర్ (బారికేడ్)పై ఆపరేషన్ సిందూర్ ను గుర్తుచేసే పుష్పాలంకరణతో లోగోను ప్రదర్శిస్తున్నారు. వేడుకల ఆహ్వాన పత్రాలపైనా ఆపరేషన్ సిందూర్ లోగోను ముద్రించారు. దాంతోపాటు 'నవ భారత్'ను సూచిస్తూ చీనాబ్ వంతెన వాటర్ మార్క్ ఏర్పాటు చేశారు

### జ్ఞానపథ్‌లో 'నవ భారత్' స్వరూపావిష్కరణ

జాతీయ పతాకావిష్కరణ సమయంలో పుష్ప వర్షం అనంతరం ప్రధానమంత్రి ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. ఆయన ప్రసంగం ముగిశాక సైనిక, నావిక, వైమానిక దళాల స్త్రీ-పురుష నేషనల్ కేడెట్ కోర్ (ఎన్‌సీసీ) కేడెట్లు, 'మై భారత్' వాలంటీర్లు జాతీయ గీతం ఆలపిస్తారు. ఈ రెండు విభాగాల నుంచి 2,500 మంది స్వాతంత్ర్య వేడుకలలో పాల్గొంటున్నారు. వీరంతా జ్ఞానపథ్‌లో ప్రాకారానికి ఎదురుగా 'నవ భారత్' లోగో ఆకారంలో కూర్చుని ఆ స్వరూపాన్ని కళ్లకు కట్టేలా చేస్తారు.

### ప్రత్యేక అతిథులు

ఈ సంవత్సరం స్వాతంత్ర్య వేడుకలను వీక్షించడం కోసం వివిధ రంగాల నుంచి 5,000 మందికి ప్రత్యేక అతిథులుగా ఆహ్వానాలు అందాయి. మహిళలు పిల్లల సాధికారతకు కోసం కృషి చేస్తున్న 171 మంది ప్రత్యేక అతిథులు ఈ వేడుకకు హాజరవుతారు. ఆహ్వానితులలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లు, జజ×ూ , ూవీ జూా=జూా నుండి పిల్లలు, చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్లు (జఖూాలు), జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లు (ఐజూాలు), వన్ స్టాప్ సెంటర్ల (ూాజలు) సిబ్బంది, రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల నుండి మహిళా శిశు అభివృద్ధి శాఖకు చెందిన అధికారులు హాజరవుతారు. వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి ఆయా ప్రాంతాల సంప్రదాయ వస్త్రధారణతో వచ్చి ఈ మహోత్సవం తిలకించేందుకు 1,500 మందికిపైగా ప్రజలకు ఆహ్వానం అందింది.

# ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదు

మొదటి పేజీ తరువాయి...

స్వేచ్ఛా పండుగ మాత్రమే కాదని, ప్రతి భారతీయుడికి గర్వకారణమని అన్నారు. మన రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదని అన్నారు. ప్రజాస్వామ్య మార్గంలో సవాళ్లు ఎదురైనప్పటికీ భారతదేశం విజయం సాధించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల వల్లే 78 సంవత్సరాల క్రితం దేశానికి స్వేచ్ఛ వచ్చిందని అన్నారు. రాష్ట్రపతి ముర్ము ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ గురించి తన ప్రసంగంలో ప్రస్తావించారు. ఉగ్రవాదంపై మానవాళి పోరాటానికి ఉదాహరణగా ఆపరేషన్ సింధూర్ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. పహల్గాం దాడికి భారతదేశం తీసుకున్న నిర్ణయాత్మక, దృఢమైన ప్రతిస్పందన ఇదని, దీనితో మన సాయుధ దళాలు దేశాన్ని రక్షించడానికి ఏ పరిస్థితిని అయినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని నిరూపించిందన్నారు. పహల్గాంలో అమాయక పౌరులపై జరిగిన ఉగ్రదాడిని అమానుషమైన, పిరికిపంద చర్యగా పేర్కొన్నారు. ఉగ్రవాదంపై మానవాళి పోరాటంలో 'ఆపరేషన్ సిందూర్ ఒక ఉదాహరణగా చరిత్రలో నిలిచిపోతుందని చెప్పారు. పహల్గాం ఉగ్రదాడిని దేశమంతా ముక్తకంఠంతో ఖండించింది. మనల్ని విభజించాలనుకునే వారికి దీటైన జవాబు ఇచ్చింది. 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ఉగ్రమూకలకు గుణపాఠం నేర్పింది. దేశాన్ని కాపాడే విషయంలో మన సాయుధ బలగాలు ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని ఈ ఆపరేషన్ చాటి చెప్పింది. రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమం విజయానికి నిదర్శనంగా నిలిచింది. సుపరిపాలన, అవినీతిని సహించని విధానాలతో భవిష్యత్తు వైపు దేశం పయనిస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం జీడీపీ వృద్ధి రేటుతో..



ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. కశ్మీర్ లోయలో రైలు మార్గంతో స్థానికంగా వాణిజ్యం, పర్యాటకం మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, ప్రతి వయోజన పౌరుడికి ఓటు- హక్కు ప్రసాదించిన ప్రజాస్వామ్య మార్గాన్ని మనం స్వీకరించా మని గుర్తు చేశారు. దీని ద్వారా మన విధిని నిర్ణయించుకునే హక్కును మనమే ఇచ్చుకున్నామని అన్నారు. సవాళ్లు ఉన్నప్పటికీ, భారత ప్రజలు ప్రజాస్వామ్యాన్ని విజయవంతంగా స్వీకరించారని, మనకు రాజ్యాంగం, ప్రజాస్వామ్యం అన్నింటికంటే ముఖ్యమైనవి అన్నారు.ఆగస్టు 15 దేశ ప్రజల సమిష్టి జ్ఞాపకాలలో నిలిచిపోయే చారిత్రాత్మక తేదీ అని ఆమె పేర్కొన్నారు. సుదీర్ఘ వలస పాలనలో భారతీయులు తరతరాలుగా స్వేచ్ఛ గురించి కలలు కన్నారని అన్నారు. దేశంలోని ప్రతి మూల నుంచి ప్రజలందరూ విదేశీ పాలన సంకెళ్లను తెంచుకోవాలని శాంతియుత మార్గంలో పోరాడారని తెలిపారు. వారి పోరాటం అచంచల మైన ఆశావాదంతో నిండి ఉంది. ఇది స్వాతంత్ర్యం తర్వాత కూడా మన అభివృద్ధిని నడిపించిందని అన్నారు. రేపు మనం త్రివర్ణ పతాకానికి వందనం చేస్తున్నప్పుడు 78 సంవత్సరాల క్రితం ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన త్యాగధనులందరికీ కూడా నివాళులు అర్పిస్తామని అన్నారు. శుభాంశు శుక్లా అంతరిక్ష ప్రయాణం.. ఒక తరాన్ని గొప్ప కలలు కనేలా ప్రేరేపించింది. అదేవిధంగా దేశ మానవసహిత అంతరిక్ష కార్యక్రమం 'గగన్‌యాన్'కు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటు-ంది. మరోవైపు.. నూతన ఆత్మవిశ్వాసంతో మన యువత క్రీడల్లో తమదైన ముద్ర వేస్తున్నారు. ముఖ్యంగా చదరంగంలో మునుపెన్నడూ లేని విధంగా భారత్ ఆధిపత్యం చెలాయిస్తోంది. 'జాతీయ విద్యా విధానం-2020' విస్తృత మార్పులు తీసుకొచ్చింది. దేశంలో ఆదాయ అసమానతలు తగ్గుతున్నాయి. ప్రాంతీయ అసమానతలు కూడా కనుమరుగవుతున్నాయి. సామాజిక సంక్షేమంతో కూడిన సమగ్ర ఆర్థిక వృద్ధి.. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే దిశగా భారత్‌ను ముందుకు నడుపుతోందని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేసిన ప్రసంగం ఆలోచనాత్మకంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. దేశ సమష్టి పురోగతిని, రాబోయే అవకాశాలను ప్రధానంగా ప్రస్తావించారని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం÷-ర కోసం మహనీయులు చేసిన త్యాగాలను గుర్తుచేశారన్నారు. అదేవిధంగా.. దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామికావాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారని ప్రధాని 'ఎక్స్'లో పేర్కొన్నారు.

# ఈసీకి సుప్రీం షాక్

మొదటి పేజీ తరువాయి...

సోషల్ విరీడియా హ్యాండిల్ ఉంటే, అక్కడ కూడా నోటీసును ప్రదర్శించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఆ జాబితాలో పేరు ఉన్న వ్యక్తులు తమ పేరును ఎందుకు తొలగించకూడదో పేర్కొంటూ తమ ఆధారాలను జిరాక్స్ కాపీలతో సహా సమర్పించుకోవడానికి అవకాశాలు కల్పించాలని పేర్కొంది. ఓటర్ జాబితా నుంచి తొలగించిన పేర్లను అన్ని పంచాయతీ భవనాలు, బ్లాక్ డెవలప్‌మెంట్, పంచాయతీ కార్యాలయాల నోటీసుబోర్డుపై కూడా ప్రదర్శించాలని, తద్వారా ప్రజలు జాబితాను మాన్యువల్‌గా యాక్సెస్ చేసుకునే వీలుంటుందని తెలిపింది. బిహార్‌లో ఇటీవల నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో 65 లక్షల మంది పేర్లను తొలగించిన విషయం తెలిసిందే. అదేవిధంగా.. ఓటర్ల జాబితాలో పేర్లు గల్లంత్కైనవారు ఆధార్ కార్డు సమర్పించవచ్చని తెలిపింది. బిహార్‌లో ఎస్ఐఆర్ పక్రియను సవాల్ చేస్తూ దాఖల్కైన పిటిషన్లపై సుప్రీం కోర్టులో గురువారం విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం తన వాదనలు వినిపిస్తూ.. ఓటర్ల జాబితా సవరణ వంటి నిర్ణయాలు తీసుకునేందుకు ఈసీకి అధికారాలు ఉన్నాయి. రాజకీయ వాతావరణంలో పనిచేస్తున్న నేపథ్యంలో.. వివాదాస్పదం కాని నిర్ణయమంటూ ఏదీ లేదు. పార్టీల పోరు మధ్యలో చిక్కుకున్నాం. గెలిస్తే ఈవీఎంలు మంచివని, ఓడిపోతే చెడ్డవని ప్రచారం చేస్తున్నారని పేర్కొంది. ఓటర్ల జాబితాలో మరణించిన, వలసవెళ్లిన, ఇతర నియోజకవర్గాలకు తరలిన ఓటర్ల పేర్లను ఎందుకు వెల్లడిరచలేరని ఈసీని సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. ఆ పేర్లను ఎందుకు బహిర్గతం చేయకూడదని.. తద్వారా బాధితులు 30 రోజుల్లోపు పరిష్కార చర్యలు తీసుకోవచ్చు కదా అని తెలిపింది. పౌరుల హక్కులు రాజకీయ నేతలపై ఆధారపడి ఉండకూడదని భావిస్తున్నట్లు చెప్పింది. అయితే.. తొలగించిన వ్యక్తుల జాబితాను పార్టీలకు ఇచ్చినట్లు- ఈసీ వెల్లడిరచింది. జిల్లా స్థాయిలో ఈ వివరాలను పంచుకునేందుకు సిద్ధమని తెలిపింది. ఈ క్రమంలోనే ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది ఓటర్ల వివరాలను ఆగస్టు 19 నాటికి బహిర్గతం చేయాలని ఎన్నికల సంఘానికి సుప్రీం కోర్టు ఆదేశించింది. తొలగింపునకు కారణాలు సహా ప్రచురించి.. జిల్లా రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉంచాలని తెలిపింది.

# జమ్మూకశ్మీర్‌లో పెను విషాదం

మొదటి పేజీ తరువాయి...

కంట్రోల్ రూమ్, హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు- చేసింది. ఐదుగురు అధికారులను కంట్రోల్ రూమ్‌లో అందుబాటులో ఉంచింది. కిశ్త్‌వాడ్ జిల్లాలోని ప్రఖ్యాత మాచైల్ మాతా (చండీ)మందిరానికి వెళ్లే యాత్ర బేస్ పాయింట్ ఇదే. ఇక్కడే యాత్రికులు తమ వాహనాలు ఉంచి.. కాలి నడకన దర్శనానికి వెళ్తుంటారు. కిశ్త్‌వాడ్ ప్రాంతంలోని చోసిటీలో మెరుపు వరదలు చోటుచేసుకొన్నాయి. ఇది మాచైల్ మాత మందిర యాత్రకు బేస్ క్యాంప్. సహాయక కార్యక్రమాలు మొదలయ్యాయని సహాయ కమిషనర్ పంకజ్ శర్మ వెల్లడించారు. మరోవైపు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ స్పందిస్తూ చోసిటీ-లో క్లౌడ్ బరస్ట్‌లో భారీగా ప్రాణనష్టం చోటు- చేసుకొనే ప్రమాదం ఉంది. అధికారులు తక్షణమే రంగంలోకి దిగారు. నష్టం అంచనా వేయడం.. వైద్య సౌకర్యాలు కూడా వేగంగా ఏర్పాటు- చేస్తున్నారు. నా ఆఫీస్‌కు నిరంతరం అప్‌డేట్లు- అందుతున్నాయి. అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తాం అని పేర్కొన్నారు. రెండు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఇప్పటికే చోసిటీ-కి తరలి వెళ్లాయి. అదనపు ఎస్డీఆర్ఎఫ్ బృందాలు, హెలికాప్టర్లను సిద్ధం చేస్తున్నారు. మాచైల్ మాతా మందిరం సముద్ర మట్టానికి సుమారు 2,800 మీటర్ల ఎత్తులో ఉంది. జులై 25న ఈ యాత్ర మొదలైంది. జమ్మూ డివిజన్ నుంచి వేల సంఖ్యలో యాత్రికులు ఇక్కడకు వచ్చారు. సెప్టెంబర్ 5వ తేదీన ఈ యాత్ర ముగియనుంది. ఈ పెను విషాదం నేపథ్యంలో మాచైల్ యాత్రను నిలిపివేశారు. హిమాచల్ ప్రదేశ్‌లో కూడా భారీ వర్షాలు కొనసాగుతున్నాయి. అక్కడ బుధవారం క్లౌడ్‌బరస్ట్‌లు చోటు- చేసుకొన్నాయి. శిమ్లా, లాహోల్-స్పితి ప్రాంతాల్లో చాలా నిర్మాణాలు కొట్టుకుపోయాయి. దాదాపు జాతీయ రహదారులతో సహా 300 మార్గాలను మూసివేశారు. శిమ్లాలోని విద్యుత్తు సరఫరా కార్యాలయం కూడా దెబ్బతింది. ఇక కుల్లు జిల్లాలో క్లౌడ్ బరస్ట్ చోటు- చేసుకొందని కలెక్టర్ వెల్లడించారు.

# పోలీస్‌లకు డిగ్రీ కనీస విద్యార్హత

మొదటి పేజీ తరువాయి...

తొలిసారిగా తెలంగాణా పోలీస్ డిపోర్ట్‌మెంట్‌లో విధులు నిర్వహిస్తున్న వారందరికీ గ్రాడ్యుయేషన్ ఉండాలని నిర్ణయించామని డీజీపీ జితేందర్ తెలిపారు. అందులోభాగంగా గురువారం హైదరాబాద్‌లో తెలంగాణా పోలీస్, బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీల మధ్య ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ మాట్లాడుతూ.. పోలీస్ డిపోర్ట్‌మెంట్‌లో 10వ తరగతి, ఇంటర్ చదివి గతంలో ఈ పోలీస్ శాఖలో చేరారని గుర్తు చేశారు. అయితే వారికి గ్రాడ్యుయేషన్ కల్పించాలని పోలీస్ శాఖ నిర్ణయం తీసుకుందన్నారు. వాని గ్రాడ్యుయేషన్ చేయించాలనే ఉద్దేశంతో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చు కున్నామని వివరించారు. డిపార్ట్‌మెంట్‌లో దాదాపు కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్స్.. 30 వేల మంది గ్రాడ్యుయేషన్ పూర్తి చేయని వారు ఉన్నట్లు తాము గుర్తించామని పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లలో పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో అందరూ గ్రాడ్యుయేషన్ చేసిన వారిగా ఉండాలని తమ సంకల్పమని ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ స్పష్టం చేశారు. ఇక అంబేద్కర్ యూనివర్సిటీ- వీసీ గంటా చక్రపాణి మాట్లాడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాల పోలీస్ శాఖలకంటే.. మనం అన్ని రకాలుగా ఉత్తమ స్థానంలో ఉన్నామన్నారు. డీజీపీ జితేంద్రకి వచ్చిన అలోచనే ఇప్పుడు కార్యరూపం దాల్చిందని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో ప్రస్తుతం వివిధ విభాగాల్లో, పలు పోస్టుల్లో పని చేస్తున్న వారిలో కొందరికి డిగ్రీ అర్హత లేదని తెలిపారు. పలు కారణాలతో డిగ్రీ చేయకపోవడం లేదా డిగ్రీ మధ్యలోనే ఆపేసిన వాళ్లు సైతం ఉన్నారని వివరించారు. అలాంటి వారికి మా యూనివర్సిటీ- ద్వారా ఓపెన్ డిగ్రీ చేసే అవకాశం కల్పిస్తున్నామన్నారు. అంతే కాకుండా.. వీళ్లకు అదనంగా పోలీసింగ్‌కి కావాల్సిన శిక్షణ సైతం అందిస్తామని తెలిపారు. ఒక వైపు విధులు నిర్వహిస్తూనే.. మరోవైపు చదువుకునే వెసులుబాటు- కల్పించనున్నామని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలోని ట్రైనింగ్ సెంటర్లను తాము ఈ అభ్యర్థుల కోసం వినియోగించుకోనున్నామని వీసీ ఘంటా చక్రపాణి చెప్పారు.

# ఢిల్లీ వీధి కుక్కల వివాదం

మొదటి పేజీ తరువాయి...

ప్రేమికులు తీవ్ర నిరసన వ్యక్తం చేయడంతో పలు పిటిషన్లు దాఖలయ్యాయి.

ఢిల్లీ ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా.. కుక్కకాటు వల్ల చిన్నారులు చనిపోతున్నారని, రేబిస్ కేసులు పెరుగుతున్నాయని కోర్టు దృష్టికి తెచ్చారు. "గతేడాది దేశవ్యాప్తంగా 37 లక్షల కుక్కకాటు కేసులు నమోదయ్యాయి. స్టెరిలైజేషన్ చేస్తే రేబిస్ ఆగదు. కుక్కలను చంపాల్సిన అవసరం లేదు. వాటిని వేరుగా ఉంచాలి. తల్లిదండ్రులు తమ పిల్లలను ఆడుకోవడానికి బయటకు పంపలేని పరిస్థితి ఉంది" అని ఆయన వాదించారు.

జంతు సంక్షేమ సంస్థ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదిస్తూ, అసలు ఢిల్లీలో తగినన్ని షెల్టర్ హోమ్స్ లేనప్పుడు కుక్కలను ఎక్కడికి తీసుకెళతారని ప్రశ్నించారు. "షెల్టర్ హోమ్స్ లేనప్పుడు ఈ ఉత్తర్వులు ఎలా వర్తిస్తాయి? కుక్కలను ఒకేచోట బంధిస్తే అవి ఒకదానిపై ఒకటి దాడి చేసుకుని చనిపోయే ప్రమాదం ఉంది. ఇది చాలా భయంకరమైన పరిస్థితికి దారితీస్తుంది" అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మరో సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ కూడా మౌలిక సదుపాయాల కొరతను ప్రస్తావించారు.

ఇరుపక్షాల వాదనలు విన్న జస్టిస్ విక్రమ్ నాథ్, పార్లమెంటు చట్టాలు చేసినా అధికారులు వాటిని అమలు చేయడంలో విఫలమవుతున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "ఒకవైపు మనుషులు ఇబ్బంది పడుతుంటే, మరోవైపు జంతు ప్రేమికులు ఆందోళన చెందుతున్నారు. దీనికంతటికీ అధికారుల వైఫల్యమే కారణం" అని ధర్మాసనం అభిప్రాయపడింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు ఈ కేసులో తీర్పును రిజర్వ్‌లో ఉంచుతున్నట్లు ప్రకటించింది.

# హిమాయత్ సాగర్ జలాశయం గేట్లు ఎత్తివేత

## ఈసా కాలువ పరిసరాల్లో నివాసం ఉండే ఇళ్లలోకి వరద నీరు



ఈసా కాలువ మార్గం లో జనచైతన్య కాలనీ వద్ద ఉన్న మొండికత్వ



హైదరీ ఎంక్లేవ్ వద్ద ఇళ్ల పరిసరాలలో వరద నీరు



ఈసా కాలువ వద్ద విపత్తు స్పందన బృందం సభ్యులు

బుద్వేల్, ఆగస్టు 14(నమస్తే ఉదయం): హిమాయత్ సాగర్ నుంచి బాపుఘాట్ వరకు ఉన్న ఈసా కాలువ పరివాహక ప్రాంతాలలో ఉన్న నివాసాల ప్రాంతాలకు వరద నీరు రావడంతో హైదరీ ఎన్ క్లేవ్ లో నివాసం ఉండే ప్రజలు ఇబ్బందులకు గురైనారు. గ్రౌండ్ ఫ్లోర్ లో నివాసం ఉండే ప్రజలు ఇళ్లకు తాళాలు వేసుకుని తమకు తెలిసిన వారి ఇళ్లలోకి వెళ్లిపోయారు. మొదటి అంతస్థు, రెండవ అంతస్థు లలో ఉన్న వారు అదే ప్రాంతాలలో ఉండిపోయారు. హిమాయత్ సాగర్ జలాశయం ఎగువ బాగంలో బుధవారం కురిసిన భారీ వర్షాలకు జలాశయ నీటి మట్టం పెరగడంతో గురువారం హిమాయత్ సాగర్ 10 గేట్లను నాలుగు ఫీట్ల మేర ఎత్తడంతో ఈ పరిస్థితి నెలకొంది.

**ఈసా బఫర్ జోన్ లో నిర్మాణాలు ఉండటంతోనే ఈ దుస్థితి**

హిమాయత్ సాగర్ నుంచి బాపుఘాట్ వరకు ఉన్న కాలువను ఈసా కాలువ అంటారు. ఆ కాలువ పక్కన బఫర్ జోన్ స్థలంలో నిర్మాణాలు ఉండటంతో హిమాయత్ సాగర్ జలాశయం నిండినప్పుడల్లా బఫర్ జోన్ లో ఉన్నటువంటి హైదరీ ఎన్ క్లేవ్ లోకి వరద నీరు వచ్చి చేరుతుంది.

అధికారులు బఫర్ జోన్లో ఉన్న నిర్మాణాలను తొలగిస్తామని మార్కింగ్ చేసినప్పటికి ఆ తర్వాత ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

**ఈసా కాలువ చెట్ల మధ్య మనిషి ఉన్నాడని ప్రచారం :**

ఈసా కాలువ వరదలకు ఓ మనిషి కొట్టుకునిపోయి చెట్ల మధ్య ఇరుక్కున్నాడని ప్రచారం జరిగింది. కానీ గ్రేటర్ విపత్తు స్పందన బృందాలు ఆ ప్రాంతంలో పరిశీలించిన తర్వాత అలాంటిదేమి లేదని తేల్చి చెప్పారు.

**ప్రమాదమని తెలిసినా, మొండి కత్వ వద్దకు యువకులు:**

ఈసా కాలువ మధ్యలో జనచైతన్య వెంచర్ వద్ద ఉన్న మొండి కత్వ ప్రాంతం వద్ద వరద నీరు ఉదృతిగా ప్రవహిస్తుంది. హిమాయత్సాగర్ 10 గేట్లు ఎత్తడంతో ఈ వరద మరింత ఎక్కువైంది. మొండి కత్వ వద్ద ఉన్న అనకట్ట పై నుంచి నీరు పారుతుండటం వాటర్ పాల్స్ను తలపిస్తుంది. ఆ స్థలం చాలా ప్రమాదకరంగా ఉంటుంది.



హిమాయత్ సాగర్ జలాశయం గేట్లు ఎత్తివేత

అక్కడికి వెళ్లడానికి అనువుగా ఉండదు. జారీ పడితే అంతే సంగతులు. అయినా కొందరు యువకులు ఆ స్థలంలోకి వెళ్లి సెల్ఫీలు తీసుకోవడం జరిగిం ది. గ్రేటర్, విపత్తు స్పందన బృందాలు, పోలీసులు మొండి కత్వ వద్దకు యువతను వెళ్లకుండ చూడాల్సిన అవసరం ఉందని పలువురు గుర్తు చేస్తున్నారు.



డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడి కోర్టు ద్వారా సేవ చేయాలని సూచించిన వారికి సూచనలు చేస్తున్న రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏ సీ పి ఎ. బాలాజీ, ఇన్స్ పెక్టర్ సీ హెచ్ రాజు

# డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ ఆరుగురికి రెండు రోజుల జైలు శిక్ష

## ఏడుగురికి ఒక రోజు సామాజిక సేవ చేయాలని కోర్టు ఆదేశం

బుద్వేల్, ఆగస్టు 14(నమస్తే ఉదయం) : ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించి డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుబడ్డ 13 మందిని రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు రాజేంద్రనగర్ మూడవ ప్రత్యేక మెట్రో పాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి శోభ ముందు ప్రవేశ పెట్టగా ఆమె అరుగురికి రెండు రోజుల జైలు శిక్ష విదిస్తు తీర్పు చెప్పారు. మరో ఏడుగురికి ఒక రోజు ఆరాంఘర్ చౌరస్తాలో సామాజిక సేవ చేయాలని సూచించారు. సామాజిక సేవ చేయాలని కోర్టు ద్వారా ఆదేశాలు పొం దిన ఏడుగురికి గురువారం రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసీపీ ఎ. బాలాజీ, ఇన్స్పెక్టర్ సీహెచ్ రాజు సూచనలు, సలహాలు అందజేసి వారి ద్వారా ఆరాంఘర్ చౌరస్తాలో ట్రాఫిక్ విధులను చేయిం చారు.

# ఈ నెల 18 నుంచి వ్యవసాయ అనుబంధ కోర్సులకు కౌన్సిలింగ్

బుద్వేల్, ఆగస్టు 14(నమస్తే ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఆస్ట్రేలియా కు చెందిన వెస్టన్ సిడ్నీ యూనివర్శిటీ లు సంయుక్తంగా అందిస్తున్న బీఎస్సీ అగ్రికల్చరల్ డ్యూయల్ డిగ్రీ కోర్సులో ప్రవేశాల కోసం ఈ నెల 18వ తేదీన కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ ఓ ప్రకటన లో తెలిపారు. వర్సిటీ విడుదల చేసిన నోటిఫికేషన్ కు అనుగుణంగా ఇది వరకే దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ కౌన్సిలింగ్ కు హాజరు కావాలని ఆయన సూచించారు. వెస్టన్ సిడ్నీ యూనివర్శిటీ. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలు అందిస్తున్న ఈ కోర్సులో ప్రవేశాలకు సంబందించిన కౌన్సిలింగ్ వర్శిటీ క్యాంపస్ లో గల నీటి సాంకేతిక పరిజ్ఞాన కేంద్రం అడిటోరియంలో ఉదయం 10 గంటలకు ప్రారంభమౌతుందన్నారు.

**19 నుంచి 23వ తేదీ వరకు వ్యవసాయ, వెటర్నరీ, ఉద్యాన యూజీ డిగ్రీ కోర్సులకు సంయుక్త కౌన్సిలింగ్:**

వ్యవసాయ విశ్వవిద్యాలయం, పీవీ నర్సింహ్మారావు పశువైద్య విశ్వవిద్యాలయం, శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయాలు అందిస్తున్న యూజీ డిగ్రీ కోర్సులలో ప్రవేశాలకు ఈ నెల 19 నుంచి 23వ తేదీ వరకు మొదటి దశ కౌన్సిలింగ్ ను నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ తెలిపారు. ఈ కౌన్సిలింగ్ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ఉదయం 9:30 గంటల నుంచి ప్రారంభమౌతుం దన్నారు.



శివరాంపల్లిలో నిర్వహించిన తిరంగా ర్యాలీ లో పాల్గొన్న సందీప్ ముదిరాజ్, మేకల వనితా దామోదర్ రెడ్డి, హరికిషన్ జి తదితరులు



హైదర్ గూడలో ఎన్ మల్లారెడ్డి తదితరులు

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముస్తాబైన రాజేంద్రనగర్

బుద్వేల్, ఆగస్టు 14(నమస్తే ఉదయం): 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడానికి రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ప్రభుత్వ సంస్థలు, ప్రైవేటు కార్యాలయాలు, యువజన, స్వచ్ఛంద సంస్థల సభ్యులు సన్నాహాలు చేస్తున్నారు. అనేక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలకు, శిక్షణ కేంద్రాలకు నిలయమైన రాజేంద్రనగర్ సర్కిల్ లో స్వాతంత్ర్య దినోత్సవ సందడి కనిపిస్తుంది. రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో ఉదయం 8:30 గంటల కు జాతీయ పతకాన్ని ఎగురవేయడం జరుగుతుందని క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేముల వెంకటేశ్, ఎస్ వెంకటేశ్, కోశాధికారి జి వేణేగోపాల్ లు ఓ ప్రకటనలో తెలి పారు. సభ్యులందరు సకాలంలో హాజరు కావాలన్నారు.

**బీజేపీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ ర్యాలీలు**

ప్రధాని నరేంద్రమోడీ ఇచ్చిన పిలుపు మేరకు బీజేపీ నాయకులు రాజేంద్రనగర్ సర్కిల్ లో హర ఘర్ తిరంగ ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రతి ఒక్కరు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా తమ ఇంటిపై జెండా ను ఎగురవేసుకోవాలని సూచిస్తు జాతీయ పతకాలను అందజేశారు. ఈ కార్యక్రమాలలో బీజేపీ నాయకులు ఎన్ మల్లారెడ్డి, మేకల వనితా దామోదర్ రెడ్డి, పసుపుల సందీప్ ముదిరాజ్. జి.బాబురావు, హరికిషన్ జీ. విజయ్ కుమార్, సాయి యాదవ్ తో పాటు పెద్ద ఎత్తున బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# స్వాతంత్ర్య వేడుకలను విజయ వంతం చేయాలి

## మాజీ కౌన్సిలర్ మహ్మద్ షరీఫ్ ఆధ్వర్యంలో పోస్టర్

బుద్వేల్, ఆగస్టు 14 నమస్తే ఉదయం): 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని మజ్లీస్ పార్టీ మాజీ కౌన్సిలర్ మహమ్మద్ షరీఫ్ , మజ్లిస్ పార్టీ రాఘవేంద్ర కాలనీ అధ్యక్షుడు మహమ్మద్ అర్బాజ్ లు కోరారు. మజ్లిస్ పార్టీ అధ్యక్షుడు , హైదరాబాద్ పార్లమెంటు సభ్యుడు అసదుద్దీన్ ఓవైసీ నేతృత్వంలో భారత దేశంలో లౌకిక, ప్రజాస్వామ్య, రాజ్యాంగబద్ధమైన పాలన కోసం పోరాటం జరుగుతున్నద న్నారు. శాసనసభలో మజ్లీస్ పక్ష నాయకుడుగా ఉన్న అక్బరుద్దీన్ ఓవైసీ నిరంతరం ప్రజా సమస్యల కోసం పాటుపడుతున్నారన్నారు. శాసనమండలి సభ్యుడు మీర్జా రహ్మత్ బేగ్, మాజీ కార్పొరేటర్ హబీబ్ జైన్ ఆరీఫ్ లకు, రాజేంద్రనగర్ సర్కిల్ ప్రజలకు 78వ స్వాతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు.



ఎర్రబోడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కు ఎల్ ఈ డీ స్మార్ట్ టీవీ, సౌండ్ సిస్టమ్ ను బహుకరిస్తున్న రాజేంద్రనగర్ కార్పొరేటర్ పి అర్చన జయప్రకాష్

# ఎర్రబోడ ప్రభుత్వ పాఠశాలకు స్మార్ట్ టీవీ, సౌండ్ సిస్టమ్ బహుకరించిన కార్పొరేటర్ అర్చన జయప్రకాష్



కార్పొరేటర్ పి అర్చన జయప్రకాష్ లను సన్మానిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుచరిత

బుద్వేల్, ఆగస్టు 14(నమస్తే ఉదయం): ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు సాంకేతిక విద్య గురించి అవగాహన కల్పించడానికి గాను ఎల్ఈడీ స్మార్ట్ టీవీ తో పాటు సౌండ్ సిస్టమ్ను అందజేయడం జరిగిందని రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ పి.ఆర్చన జయప్రకాశ్ తెలిపారు. ఎర్రబోడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుచరిత కోరిక మేరకు ఈ సౌకర్యాన్ని కల్పించడం జరిగిందన్నారు. ఇటీవల పాఠశాలను సందర్శించినప్పుడు విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించడానికి స్మార్ట్ టీవీ అవసరం అని కోరడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని, ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వం అందజేస్తున్న సౌకర్యాలను పొందుకోవాలన్నారు. పాఠశాలకు స్మార్ట్ టీవీ ని బహుకరించిన కార్పొరేటర్ పి.అర్చన జయప్రకాశ్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయ రాలు సుచరిత సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి, నాయకులు పి.జీవన్ దాస్, సూర్యప్రకాశ్ రెడ్డి, రాజేశ్, గిరిబాబు, ప్రేమ్ రాజ్, రాహుల్, రాముచారి తదితరులు పాల్గొన్నారు.



# భావితరాల్లో దేశభక్తిని పెంపొందించేందుకే హర్ ఘర్ తిరంగ్ యాత్ర

**మాధవరం కాంతారావు**

కూకట్‌పల్లి, ఆగస్టు 14 (నమస్తే ఉదయం) 79వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కూకట్‌పల్లి జేఎన్టీయూ సిగ్నల్ నుండి కూకట్ పల్లి హుడా ట్రక్ పార్క్ వరకు స్వచ్ఛభారత్ అభియాన్ అధ్యక్షుడు మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో మార్చ్ ఫర్ ది నేషన్ పేరిట హర్ ఘర్ తిరంగ యాత్ర ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్రావు పాల్గొన్నారు. పలు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు, ఎన్ సీ సీ క్యాడెట్స్ 1000 మీటర్ల జాతీయ జెండాని పట్టుకొని భారత్ మాతాకీ జై అంటూ ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు మాట్లాడుతూ భారత ప్రధాని మోడీ పిలుపుమేరకు గత కొన్ని సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా కుల మతాలకు, ప్రాంతాలకు, అతీతంగా తిరంగా యాత్ర నిర్వహిస్తున్నారని ఇలాంటి కార్యక్రమాల ద్వారా యువకుల్లో, విద్యార్థులలో దేశభక్తి పెంపొంది భావితరాలకు దేశభక్తి కలుగుతుంది అని తెలిపారు.



# ఎన్‌ఎస్‌యుఐ రాష్ట్ర ఇన్చార్జ్ హజ్రత్ ముల్లాను మర్యాదపూర్వక కలిసిన గొల్ల జాన్

కూకట్‌పల్లి, ఆగస్టు 14 (నమస్తే ఉదయం)తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ నాయకులు నూతనంగా నియమితులైన రాష్ట్ర ఇన్‌చార్జ్ అఫ్రోజ్ ముల్లాను తెలంగాణ రాష్ట్ర ఎన్‌ఎస్ యు ఐ నాయకుడు గుల్లజాన్ ఆధ్వర్యంలో గురువారం గాంధీ భవన్‌లో సాదరంగా స్వాగతించారు. అనంతరం గొల్ల జాన్ రాష్ట్రంలో ఎన్ ఎస్ యు ఐ ప్రస్తుత పరిస్థితిని ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ గత దశాబ్దంలో సవాలుతో కూడిన సమయాల్లో కూడా సంస్థకు సేవలందించిన మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో అంకితభావంతో పనిచేసే కార్మికులకు గుర్తింపు ఇవ్వాలని కోరారు. ఎన్‌ఎస్ యు ఐ జాతీయ అధ్యక్షుడు వరుణ్ చౌదరి జీ నాయకత్వంలో తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ కమిటీలను త్వరగా పూర్తి చేయాలని ఆయన కోరారు.

# ప్రమాదానికి ఆస్కారం ఉన్న ప్రాంతాలపై నిరంతరం నిఘా పెట్టండి





జల్ పల్లి, లక్ష్మిగూడ మార్గంలో రోడ్డుపై పారుతున్న వరద నీటిని జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పరిశీలిస్తున్న జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్

### ట్రాఫిక్, విపత్తు స్పందన బృందాలు సమన్వయం చేసుకుంటు నగర జీవనంకు ఆటంకం కులుగకుండా చూడాలి.

### వచ్చే మూడు రోజులు అప్రమత్తంగా ఉడాలి

### రాజేంద్రనగర్ పర్యటనలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్

బుద్వేల్, ఆగస్టు 14(నమస్తే ఉదయం) : గ్రేటర్ హైదరాబాద్ నగరంలో వచ్చే మూడు రోజులు అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదానికి ఆస్కారం ఉన్న ప్రదేశాలపై నిరంతరం నిఘా పెట్టాలని, జోనల్, సర్కిల్, వార్డు అధికారులను జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఆదేశించారు. గురువారం ఉదయం రాజేంద్రనగర్ సర్కిల్ లో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్, దక్షిణ మండలం జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి , రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి సురేందర్ రెడ్డి, ఇతర విభాగాల అధికారులతో కలిసి ఆయన క్షేత్ర స్థాయిలో పర్యటిం చారు. జల్ పల్లి చెరువుతో పాటు వరద ముప్పు ఉన్న ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలనుకమిషనర్ పరిశీలించారు. వర్షాకాలంలో ప్రజల భద్రత కోసం తీసుకుంటున్న చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నగర ప్రజల ఇబ్బందులను దూరం చేసేందుకు ట్రాఫిక్, విపత్తు బృందాలు కలసి కట్టుగా పనిచేయాలన్నారు. వరద నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి నీటిని తొలగించాలన్నారు. వాటర్ లాగింగ్ పాయింట్లపై ప్రత్యేక దృష్టి పెట్టి ట్రాఫిక్ పోలీసుల సహకారంతో ట్రాఫిక్ ఫ్లో సజవుగా జరిగేలా చూడాలన్నారు. అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ప్రమాదకర స్థలాలలపై నిరంతర నిఘా పెట్టాలన్నారు. వర్షాకాలంలో ట్రాఫిక్, విపత్తు స్పందన బృందాలు సమన్వయం చేసుకుంటు నగర జీవనానికి ఆటంకం కలుగకుండ అధికారులు అప్రమత్తంగా ఉండి తక్షణ చర్యలు చేపట్టాలని కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఆదేశించారు. జల్పల్లి పెద్ద చెరువు పొంగి వరద నీరు లక్ష్మీగూడ వాంబే కాలనీ పరిసరాలలో ఉన్న రోడ్లపై పారుతుండటంతో ఆ నీయ పిరంగి నాలాలోకి మళ్లించే పనులను దగ్గరుండి పర్యవేక్షించారు.



## అత్తాపూర్ డివిజన్‌లో ఘర్ ఘర్ తిరంగ యాత్ర

రాజేంద్రనగర్, ఆగస్టు14(నమస్తే ఉదయం) అత్తాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు సుల్గే వెంకటేష్ ఆధ్వర్యంలో గురువారం ఘర్ ఘర్ తిరంగ్ యాత్ర జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి కొమురయ్య విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు దేశభక్తిని చాటుతూ తమ ఇండ్లపైన జాతీయ జెండాను ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కాడెం సుధాకర్, సని వెల్లి జయనంద్ రెడ్డి, కిరణ్ చారి , రావుల జగన్, వెంకట్ రెడ్డి, వాసు , లక్ష్మీకాంత్ రెడ్డి, శివరాజ్ గౌడ్, రాము, నరేష్, వినోద్, శశికాంత్ శర్మ ,విమల్ శర్మ ,సతీష్, శ్రీను ,అఖిల్, రాకేష్ ,భరత్, ప్రవీణ్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

### గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాలలో చేరడానికి ఈ నెల 18న స్పాట్ అడ్మిషన్లు

బుద్వేల్, ఆగస్టు 14(నమస్తే ఉదయం): రంగారెడ్డి, హైదరాబాద్, సంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ జిల్లాలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలురు, బాలికల విద్యాలయాలలో 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న పరిమిత సీట్లలో చేరడానికి ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 18న జిన్నారం లో జరిగే స్పాట్ అడ్మిషన్ కు హాజరు కావాలని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల రీజినల్ కో ఆర్డినేటర్ నాగార్జున రావు ఓ ప్రకటనలో తెలిపారు. రంగారెడ్డి జిల్లా లోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర విద్యాలయం జిన్నారం నందు ఈ నెల 18న ఉదయం 9:30 గంటలకు స్పాట్ అడ్మిషన్ కౌన్సిలింగ్ ఉంటుం దన్నారు. విద్యార్థులు సంబంధిత ధృవపత్రాలు స్టడీ, కండక్ట్ సర్టిఫికేట్. కుల ధృవీకరణ పత్రం, అనాథ అయితే తల్లిదండ్రుల మరణ ధృవీకరణ పత్రం, నివాస ధృవీకరణ పత్రాలు, ఆధార్ జిరాక్స్, స్పోర్ట్స్, పీహెచ్సీ తదితర పత్రాలతో హాజరు కావాలన్నారు. ఇతర వివరాలకు 9441917170, 9490233477 నెంబర్ లో సంప్రదించవచ్చన్నారు.





## పోలీస్ స్టేషన్‌లో పోలీసులతో కలిసి జాతీయ జెండా ఏర్పాటు చేయడం హరణీయం

### బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్

కూకట్‌పల్లి, ఆగస్టు 14 (నమస్తే ఉదయం) భారత దశ 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమంలో భాగంగా బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ కె పి హెచ్ బి పోలీస్ స్టేషన్ ముందు ఎస్సై శ్రీనివాస్ యాదవ్, ఇతర పోలీస్ సిబ్బంది, బీజేవైఎం నాయకులతో కలిసి జాతీయ జెండాను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ... ప్రతి ఇంటి మీదనే కాకుండా ప్రతి కార్యాలయంలో జాతీయ జెండాను ఏర్పాటు చేసుకుని జాతి ఐక్యతను చాటాలని అన్నారు. స్వాతంత్రం కోసం పోరాటం చేసిన పోరాట వీరుల చరిత్రను, అలాగే బ్రిటిష్ బాని సత్వపు రోజుల నుండి స్వేచ్ఛ వాయువులు పీల్చుకునే రోజుల వరకు సాగిన స్వాతంత్ర సమర చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. అందుకే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హార్ ఘర్ తిరంగ్ కార్యక్రమాన్ని తీసుకొచ్చి ప్రతి ఒక్కరినీ జాతీయ నిర్మాణంలో భాగస్వామ్యులను చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామకృష్ణారెడ్డి, సందీప్, నాయకులు విశాల్, జయరాం, పవన్, రంజిత్, మహిళా కానిస్టేబుల్ సంగీత, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి




గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 14(నమస్తే ఉదయం)రాష్ట్ర వ్యాప్తంగా మరో రెండు మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉంటాయని భారత వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు మరింత అప్రమత్తంగా ఉండి ఏవిధమైన ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై తెలంగాణ చీఫ్ సెక్రెటరీ రామకృష్ణ రావుతో కలసి మంత్రి గురువారం నాడు సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ, భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవలసిన సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయిలు విడుదల చేశామని అవసరమైతే మరిన్ని నిధులు విడుదల చేయడానికి సిద్దంగా ఉన్నామని తెలిపారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. రైల్వే లైన్లు, లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని, అలాగే నిరంతర విద్యుత్ సరఫరా, త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న చిన్న వర్షాలు 200 మిల్లీమీటర్లకే బ్యాక్ వాటర్ వల్ల అక్కడున్న ప్రజలను తరలించవలసి వస్తుందని దీనికి శాశ్వత పరిష్కారం కోసం అక్కడున్నవారిని తరలించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ నర్సింగ్ రావు వివిధ శాఖల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## అదుపు తప్పి వడ్ల డీసిఎం బోల్తా

కేటిదొడ్డి, ఆగస్టు14 (నమస్తే ఉదయం)వరి ధాన్యంతో వెళ్తున్న ఓ డీసిఎం వాహనం అదుపు తప్పి బోల్తా పడిన ఘటన గురువారం కేటిదొడ్డి మండలం వెంకటాపురం గ్రామ శివారులో చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కేటిదొడ్డి మండలం నుంచి రాయచూర్ కు ఎపి 39 యు ఎల్ 8356 నంబర్ గల డిసిఎం వాహనంలో వరి ధాన్యాన్ని తరలిస్తున్న క్రమంలో వెంకటాపురం గ్రామ శివారులో అదుపుతప్పి వాహనం బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ స్వల్పగాయాలతో బయటపడినట్లు సమాచారం. కాగ డీసీఎం వాహనంలో రాయచూర్ కు తరలిస్తున్న వరి ధాన్యం సీఎంఆర్ వడ్లా లేక రైతులకు చెందిన వడ్లా అనేది తెలియాల్సి ఉంది. కేటిదొడ్డి మండలం నందిన్నెకు చెందిన ఓ రైస్ మిల్లుకు ప్రభుత్వం కేటాయించిన సీఎంఆర్ వరి ధాన్యం గంగన్ పల్లి గోదామ్ లో స్టోరేజ్ చేసినట్లు, గురువారం నాడు గోదాం నుంచి వరిధాన్యాన్ని అక్రమంగా రాయచూర్ కు తరలిస్తున్న క్రమంలో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు మండల ప్రజలు అనుమానిస్తున్నారు. గత నెలలో నందిన్నె రైస్ మిల్లునుంచి డీసీఎం వాహనంలో సీఎంఆర్ ధాన్యం అక్రమంగా తరలిస్తున్నారని గ్రామస్తులు అడ్డుకున్నారు. అదే వాహనంలో గురువారం వరి ధాన్యం తరలిస్తుండగా వెంకటాపురం ఇర్కిచేడు గ్రామాల మధ్య అదుపు తప్పి బోల్తాపడటం కొసమెరుపు. దీనిపై రైస్ మిల్లు నిర్వాహకులను వివరణ కోరగా వరిధాన్యం నందిన్నె మిల్లుకు తరలిస్తున్న క్రమంలో అదుపు తప్పి బోల్తా పడినట్లు తెలిపారు.



## ప్రజా సమస్యలు పరిష్కరించండి

### బిజెపి యువ నాయకురాలు డికె. స్నిగ్ధా రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 14(నమస్తే ఉదయం) ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బిజెపి యువ నాయకురాలు డికె. స్నిగ్ధా రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం దరూర్ మండల కేంద్రంలో రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె. అరుణమ్మ సూచన మేరకు స్థానిక సమస్యల పై మండల తహశీల్దార్ నరేందర్ కి బిజెపి యువ నాయకురాలు డికె. స్నిగ్ధా రెడ్డి,బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ,మండల నాయకులు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా డికె. స్నిగ్ధా రెడ్డి మాట్లాడుతూ...దరూర్ మండల కేంద్రంలో ఎన్నోరోజుల నుంచి రోడ్లు అధ్వానంగా ఉన్నాయని బురద పెరుక పోయి మరమ్మతులకు నోచుకోక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని రోడ్లను వెంటనే మరమ్మత్తు చేయించాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ తో కూడిన యూరియా కావలిసినంత అందుబాటులో సరఫరా చేసిన. ఇక్కడ యూరియా అందుబాటులో లేకుండా పోయింది. ఈ విషయం లో తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బొటే, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు బండల వెంకట రాములు, అక్కల రమాదేవి,జిల్లా ఉపాధ్యక్షుడు దరూర్ కిష్టన్న, గద్వాల పోటీ చేసిన అభ్యర్థి బలిగేరా శివారెడ్డి,మండల తిమ్మా రెడ్డి,మార్లబీడు జనార్ధన్ రెడ్డి,బలిగేరా నల్లా రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు రాజేష్ అయ్యా,బిజెపి సీనియర్ నాయకులు క్రిష్ణారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి శ్రీను , బాబుల్ రెడ్డి , వేమారెడ్డి , దోర్నాల శేఖర్ అయ్యా , నరసింహా ఆచారి , తిప్పన్న , సుధాకర్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని అమలు చేయాలి

### సిఐటీయు జిల్లా అధ్యక్షుడు ఏ వెంకటస్వామి



గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 14 (నమస్తే ఉదయం) కాంగ్రెస్ పార్టీ ఐకెపి వివోఏ లకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఏ వెంకటస్వామి డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఐకెపి వివోఏ (ఉద్యోగుల సంఘం సీఐటీయు అనుబంధం) లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో 20వేల రూపాయల వేతనం ఇస్తానని హామీ ఇచ్చిందని, ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . గ్రామ స్థాయిలో మహిళా స్వయం సహాయక బృందాలను బలోపేతం చేసి మహిళా సాధికారత లో ముఖ్య పాత్ర పోషిస్తున్న వి ఓ ఏ లకు ప్రభుత్వం వెంటనే 20వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్వహించే ప్రతి కార్యక్రమం విజయవంతం కావాలంటే గ్రామ స్థాయిలో వివో ఏ లు క్రియాశీలక పాత్రను పోషిస్తున్నారని అన్నారు. అటువంటి విఓఏ ల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నదని విమర్శించారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, గ్రామ సంఘం నుండి వేతనం ఇవ్వకుండా క్యాబ్, నెట్ సౌకర్యం కల్పించకుండాపోవడం వల్ల వివో ఏ లు తమ సొంత డబ్బులతో ప్రభుత్వం ఇచ్చిన కార్యక్రమాలను అమలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.ప్రభుత్వం హామీలు అమలు చేయడానికి చేతగానప్పుడు ఎందుకు ఉద్యోగ కార్మికులను మోసం చేసే హామీలు ఇచ్చారని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా కొత్తగా వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, కిశోర బాలికలకు సంఘాలు ఏర్పాటు చేయాలని అదనపు పని భారాలను మోపుతూ వివోఏ లను ఇబ్బందులకు గురి చేస్తున్నదని విమర్శించారు. గ్రామ సంఘం గ్రేడింగ్ తో సంబంధం లేకుండా ప్రతినెల వేతనాలు విఓఏల వ్యక్తిగత ఖాతాలకు చెల్లించాలని, మూడు నెలలకు ఒకసారి వివోఏ రెన్యూవల్ పద్ధతి తీసేసి రెండు సంవత్సరాలకు పెంచాలని, గ్రామ సంఘం నుండి 3000 వేతనం ఇవ్వాలని,అర్హులైన వివో ఏ లను సిసిలుగా పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం తెలంగాణ ఐ. కె. పి. వి.ఓ. ఏ ఉద్యోగుల సంఘం( సీఐటీయు అనుబంధం)నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా సంఘాల తిమ్మప్ప ప్రధాన కార్యదర్శిగా బీసమ్మ కోశాధికారి గా జావీద్ ఉపాధ్యక్షులుగా వెంకట్రామయ్య సహాయ కార్యదర్శిగా వనిత కమిటీ సభ్యులు గా రేణుక, కళావతమ్మ, నవీన,కవితా రాణి, సోమేశ్వరి, నరసింహ, వెంకటేష్ లతో 13 మందిని నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ వివోఏ ల సంఘం జిల్లా అధ్యక్షులు డ్యాం అంజి, దరూర్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గద్వాల మండల వివో ఏ లు పాల్గొన్నారు.

# వర్షాల కారణంగా ప్రజలు ఇబ్బందుల గురికాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టండి








### అధికారులు అప్రమత్తంగా ఉండాలి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 14(నమస్తే ) రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వచ్చే 24 గంటలు మరింత అప్రమత్తంగా ఉండాలని, ఉమ్మడి పది జిల్లాలకు ప్రత్యేక సీనియర్ అధికారులను నియమించడం, సెలవుల్లో ఉన్న అధికారుల, సిబ్బంది వెనక్కు రావాలని రెవెన్యూ, విపత్తుల నిర్వహణాశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం రెవెన్యూ, విపత్తుల నిర్వహణాశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావుతో కలసి రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, సహాయక చర్యలపై కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా మరో రెండు మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉంటాయని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు, పోలీస్ కమీషనర్లు మరింత అప్రమత్తంగా ఉండి ఏవిధమైన ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గడచిన 24 గంటల్లో 10 సెంటీ మీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదైన భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, ఆసిఫాబాద్, పెద్దపల్లి, కరీంనగర్ తదితర జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులపై కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. రాబోయే 24 గంటల్లో రెడ్ అలెర్ట్‌గా ఉన్న మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలలో తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్లను అప్రమత్తం చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవలసిన సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయిలు విడుదల చేశామని అవసరమైతే మరిన్ని నిధులు విడుదల చేయడానికి సిద్దంగా ఉన్నామని తెలిపారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ లో మున్సిపల్, మెట్రో వాటర్ బోర్డు, ట్రాఫిక్ విభాగాలు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. రైల్వే లైన్లు, లో లెవెల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు.అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న చిన్న వర్షాలు 200 మిల్లీమీటర్లకే బ్యాక్ వాటర్ వల్ల అక్కడున్న ప్రజలను తరలించవలసి వస్తుందని దీనికి శాశ్వత పరిష్కారం కోసం అక్కడున్నవారిని తరలించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యంగా హైదరాబాద్ నగరంతో పాటు జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నుండి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, డిఆర్ఓ సంగీత, చేవెళ్ళ ఆర్డీఓ చంద్రకళ, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే 24 గంటలు మరింత అప్రమత్తంగా ఉండాలి

### ఉమ్మడి పది జిల్లాలకు ప్రత్యేక సీనియర్ అధికారులు
### సెలవుల్లో ఉన్న అధికారుల, సిబ్బంది వెనక్కు
### భారీ వర్షాలు, సహాయక చర్యలపై కలెక్టర్లు, ఎస్పీలతో రెవెన్యూ, విపత్తుల నిర్వహణాశాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీడియో కాన్ఫరెన్స్



జనగామ, ఆగష్టు 14 (నమస్తే ఉదయం):రాష్ట్ర వ్యాప్తంగా మరో రెండు మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉంటాయని భారత వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు, పోలీస్ కమీషనర్లు మరింత అప్రమత్తంగా ఉండి ఏవిధమైన ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ. గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై తెలంగాణ చీఫ్ సెక్రెటరీ రామకృష్ణ రావుతో కలసి గురువారం నాడు సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీసీ లో కలెక్టరెట్ లోని వీసీ హాల్ నుండి అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొన్నారు .ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.....గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.గడచిన 24 గంటల్లో 10 సెంటీమీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదైన భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, ఆసిఫాబాద్, పెద్దపల్లి, కరీంనగర్ తదితర జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులపై కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు.రాబోయే 24 గంటల్లో రెడ్ అలెర్ట్‌గా ఉన్నమెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలలో తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్లను అప్రమత్తం చేశారు.సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు.సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ లో మున్సిపల్, మెట్రో వాటర్ బోర్డు, ట్రాఫిక్ విభాగాలు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. రైల్వే లైన్లు, లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు.అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న చిన్న వర్షాలు 200 మిల్లీమీటర్లకే బ్యాక్ వాటర్ వల్ల అక్కడున్న ప్రజలను తరలించవలసి వస్తుందని దీనికి శాశ్వత పరిష్కారం కోసం అక్కడున్నవారిని తరలించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యంగా హైదరాబాద్ నగరంతో పాటు జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ఈ వీసీ లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీ వో లు, కలెక్టరెట్ ఏఓ శ్రీకాంత్, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# హర్ ఘర్‌పై తిరంగా ఎగురవేయాలి

### డివిజన్ బిజెపి అధ్యక్షులు సూరెడ్డి వినయ్ రెడ్డి





ప్రతి ఇంటిపై జెండా ఎగరవేసుకోవాలని ప్రజలకు వివరిస్తున్న బిజెపి నాయకులు

రాజేంద్రనగర్, ఆగస్టు14(నమస్తే ఉదయం) ప్రతి భారతీయుడు తమ ఇంటిపై స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగురవేయాలని మైలార్ దేవుపల్లి డివిజన్ బిజెపి అధ్యక్షులు సూరెడ్డి వినయ్ రెడ్డి కోరారు. గురువారం హర్ ఘర్ తిరంగా బీజేపీ మైలార్దేవ్‌పల్లి-2 డివిజన్ అధ్యక్షులు సురెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో కాటేదాన్ హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించారు ఆగస్టు 15 భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంలో, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ “హర్ ఘర్ తిరంగా” (ప్రతి ఇంట్లో జాతీయ పతాకం) “తిరంగా యాత్ర” కార్యక్రమాలను ఉత్సాహంగా నిర్వహిస్తోంది. దేశవ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలు, అభిమానులు జాతీయ పతాకాలను పంపిణీ చేస్తూ, ప్రతి ఇంటిపై వాటిని ఎగరేయాలని ప్రజలకు ప్రోత్సాహం అందిస్తున్నారు. ఈ కార్యక్రమాల ద్వారా దేశభక్తి, జాతీయ ఏకతా భావన పెంపొందించడం లక్ష్యం. “మోదీ పిలుపు - హర్ ఘర్ తిరంగా” అన్న నినాదం తో ఈ పిలుపు మరింత ప్రభావవంతంగా మారుతోంది.బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వి రామచంద్ర రావు తెలిపారు ు తెలంగాణ బీజేపీ విభాగం ఈ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, పలు జిల్లాలు, మండలాల్లో జాతీయ పతాకాలను విస్తృతంగా పంపిణీ చేయడం, ర్యాలీలు నిర్వహించడం ద్వారా స్వాతంత్ర్య సంగ్రామంలో చేసిన త్యాగాలను ప్రజలకు గుర్తు చేస్తోందని.ఈ సందర్భంలో ముఖ్యంగా స్వాతంత్ర్య సమర యోధులకు నివాళులు అర్పిస్తారు. అందులో సుభాష్ చంద్రబోస్ విప్లవాత్మక పోరాట పంథా కారణంగా విశేష గౌరవం పొందిన నేత. సుభాష్ చంద్రబోస్ - ప్రాముఖ్యత

ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపన - రెండో ప్రపంచ యుద్ధం సమయంలో నేటాజీ సుభాష్ చంద్రబోస్ ఆజాద్ హింద్ ఫౌజ్ (ఇండియన్ నేషనల్ ఆర్మీ)ని స్థాపించారు. ఆయన సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్ర్యం సాధించగలమని నమ్మి, ఆ లక్ష్యానికి అక్ష శక్తులతో కూటములు కట్టారు. ఆయన నినాదం “నాకు రక్తం ఇవ్వండి - నేను మీకు స్వాతంత్ర్యం ఇస్తాను” అనే మాటలు దేశభక్తికి ప్రతీకగా నిలిచాయి. జాతీయ ఏకతా - బోస్ దృష్టి ఐక్య భారతంపై ఉండేది. మతం, కులం, ప్రాంతం అనే భేదాలను మించి సమగ్ర జాతీయ గుర్తింపును సృష్టించేందుకు కృషి చేశారు. ఈ సందేశం “హర్ ఘర్ తిరంగా” కార్యక్రమంలో ప్రతిబింబిస్తుంది. నివాళులర్పణ - స్వాతంత్ర్య సమరంలో ఆయన కృషిని గుర్తుచేసే విధంగా, బీజేపీతో సహా పలు రాజకీయ నేతలు ఆయన విగ్రహాల వద్ద పూలమాలలు సమర్పించడం ఆనవాయితీ. ఇటీవల ఒక కేంద్ర మంత్రి అసోంలో “హర్ ఘర్ తిరంగా” కార్యక్రమాన్ని నేటాజీ విగ్రహానికి నివాళులు అర్పించి ప్రారంభించారు. యువతకు స్ఫూర్తిలి ధైర్యం, త్యాగం, బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా నిరసనతో నిండిన ఆయన జీవితం యువతకు ప్రేరణ. ఆయన ఉదాహరణతో “వికసిత్ భారత్” సాధనకు కృషి చేయాలని నాయకులు పిలుపునిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఒబిసి రాష్ట్ర నేత అదికే రాజు, ఒబిసి అసెంబ్లీ కన్వీనర్ బొమ్మ రాజు నర్సింహ , బల్ల శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నేత ఎం. ప్రభాకర్ , మైలార్దేవ్‌పల్లి-1 డివిజన్ అధ్యక్షులు పండు యాదవ్ , గూడూరు అంజి, కొండాల , బిజెవైఎం నేత మహేష్, గుర్రం గణేష్, సాయి గుప్తా, రెహ్మాత్, డి. వేణు కుమార్, పి. రవి, సురేష్ యాదవ్, జె. వినయ్, ఎస్. వినయ్, చరణ్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# పొంగిపొర్లుతున్న వాగులు వంకలు

### చెరువుల వద్ద గంగమ్మ తల్లి చల్లగా దీవించంటు పూజలు చేస్తున్న ప్రజలు.

మహేశ్వరం, ఆగస్టు 14 (నమస్తే ఉదయం)గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువ నుండి వస్తున్న భారీ వరదలతో మహేశ్వరం మండలంలోని, కోళ్ల పడకల్, దుబ్బచర్ల, కల్వకోల్, కేసి తండా చెరువు, తుమ్మలూరు చెరువులు నిండుకొని అలుగులు పారుతున్నాయి. నిండిన చెరువులను చూసేందుకు ప్రజలు తండోపతండాలుగా చెరువు వద్దకు చేరుకొని చెరువుల వద్ద పూజలు చేస్తున్నారు. ఎటు చూసినా చెరువుల వద్ద ప్రజలు బారులు తీరుతున్నారు. కోళ్ల పడకల్ లోని పత్తై సాగర్ చెరువును తాసిల్దార్ సైదులు పరిశీలించారు. చెరువులు,కుంటలు నిండి మత్తడి దుంకుతుండడంతో చెరువుల వద్దకు ప్రజలు వెళ్ళవద్దని ఆయన సూచించారు. భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. భారీ వర్షాలు కురుస్తున్నందువల్ల పాత ఇండ్లు, ఇనుప స్తంభాలు, కరెంటు వైర్లకు దూరంగా ఉండాలని ఆయన కోరారు. సుభాన్ పూర్ లోని భైలోని చెరువు వద్ద మాజీ సర్పంచ్ గుత్తి పద్మ పాండు గ్రామస్తులతో కలిసి చెరువు వద్ద గంగమ్మకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రాసుల కృష్ణ, మాజీ వార్డు సభ్యులు బొల్లు కృష్ణ, వర్కల రమేష్, బిజెపి నాయకులు గుత్తి రాజు గ్రామస్తులు పాల్గొన్నారు.



జనగామ, పట్టణం లోని బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

# బతుకమ్మ కుంట పనులు వేగవంతం చేయాలి

జనగామ, ఆగష్టు 14 (నమస్తే ఉదయం): జనగామ పట్టణం లోని మునిసిపాలిటీ పరిధిలో రూ. 1.50 కోట్లతో చేపట్టిన బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను గురువారం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి వాకింగ్ ట్రాక్, లైట్స్, చిల్డ్రన్ పార్క్ లను పరిశీలించారు.ముందుగా చెత్త చెదారం తొలగించాలని, ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పనులు వేగవంతంగా చేపడుతూ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అందమైన పూల మొక్కలు నాటించాలని, చూపరులను ఆకర్షించే విధంగా తీర్చిదిద్దాలన్నారు. కలెక్టర్ వెంట ఉద్యాన శాఖ అధికారి శ్రీధర్ రావు, మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ అవార్డు గ్రహీత న్యాలపల్లి విజయప్రకాష్

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డు గ్రహీత న్యాలపల్లి విజయప్రకాష్

జనగామ, ఆగష్టు 14 (నమస్తే ఉదయం): జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 7వ తేదీన హైదరాబాద్ పీపుల్స్ ప్లాజాలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన చేనేత దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం అందించే శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డు ను జనగామ వీవర్స్ కాలనీకి చెందిన న్యాలపల్లి విజయప్రకాష్ గెలుచుకున్నారు. ఈ సందర్భంగా గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అవార్డు గ్రహీత న్యాలపల్లి విజయప్రకాష్ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయ ప్రకాష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు శ్రీమతి చౌడేశ్వరి, వీవర్స్ కాలనీకి చెందిన శ్రీరామ్ శ్రీనివాస్, బిర్రు సత్యనారాయణ,రచ్చ కృష్ణమూర్తి, వంగ యుగంధర్, బొంతపల్లి చిన్న, కాముని సమ్మయ్య పాల్గొన్నారు.

# ఘనంగా స్నేహ రెడ్డి, మనిషి రెడ్డిల వివాహం

### నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి సీతక్క, ఎమ్మెల్యే మల్ రెడ్డి ,రంగారెడ్డి, ప్రముఖులు

హైదరాబాద్ (మన్నెగూడ), ఆగస్టు 14(నమస్తే ఉదయం) కోట లక్ష్మారెడ్డి, రాధ దంపతుల ఏకైక పుత్రిక డాక్టర్ స్నేహ రెడ్డి వివాహము సురకంటి దీపికా రెడ్డి నర్సింహ్మా రెడ్డి కుమారుడు డాక్టర్ మనీష్ రెడ్డితో మన్నెగూడ లోని బి.యం.ఆర్. సార్థ కన్వెన్షన్ సెంటర్ గురువారం ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకల్లో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, షాప్ చైర్మన్ శివసేనారెడ్డి, మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, సుభాష్ రెడ్డి, పలువురు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.







Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699.** Cell: 9492148733